హైదరాబాద్ వార్త



## జూపార్కులో జంతువుల ఎన్‌క్లోజర్ల వద్ద హీటర్లు ఏర్పాటు



చార్మినార్, నవంబరు 23 ప్రభాతవార్త : చలి కాలం ప్రారంభం కావటంతో హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలిజికల్ పార్కులోని జంతువుల సంరక్షణ కోసం జూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రోజు, రోజుకు చలి తీవ్రంగా పెరుగుతున్నది. జూపార్కులో 196 జాతులకు చెందిన దాదాపు రెండు వేల రెండు వందల వివిధ రకాల జంతువులు, పక్షులు, పాములతో పాటు ఇతర జంతువులు ఉన్నాయి. చలి పెరుగుతున్నందున జంతువులు చలిని తట్టుకునేందుకు జంతువుల సంరక్షణ కోసం జూ పార్కు అధికారులు ఎన్‌క్లోజర్లు వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. వెచ్చదనం కోసం జంతువులు ఉన్న ఎన్‌క్లోజర్లు వద్ద హీటర్లు నెలకొల్పారు. జంతువులు హీటర్లు నుంచి వస్తున్న వేడికి ఎదురు గా ఉంటున్నాయి. ఎన్‌క్లోజర్ల లోపలకు చల్లని గాలులు ప్రవేశించకుండా ఉండేందుకు గోనె సంచులు కట్టారు. పులులు, సింహాలు ఉన్న ఎన్‌క్లోజర్లలో ప్రత్యేకంగా చెక్కలు ఏర్పాటు చేశారు. చెక్కలు పైన పులులు, సింహాలు నిద్రిస్తున్నాయి. కాగా ప్రతీ రోజు సందర్శకులతో నె హ్రూ జూలాజికల్ పార్కు కళకళలాడుతున్నది.





# డబ్బు కొట్టు.. సర్టిఫికెట్ పట్టు!

చైతన్యపురిలో ఫేక్ సర్టిఫికేట్ ముఠా గుట్టురట్టు ..

యుఎస్, యుకే వెళ్లే గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్స్ లేనివారికి ఫేక్‌సర్టిఫికేట్‌లను అందిస్తున్న ముఠాను ఎల్బీనగర్ ఎస్‌ఓటి పోలీసులు చైత్యపురిలో అరెస్ట్ చేశారు. దేశంలో పలు యూనివర్సిటీలకు చెందిన ఫేక్ ఎడ్యూకేషన్ సర్టిఫికేట్లను తయారు చేస్తున్న ముగ్గురు నిందుతుల్ని అరెస్ట్ చేశారు. వీరి నుంచి ఉస్మానియా యూనివర్సిటీ, జెఎన్టీయూ, ఎన్జీరంగా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, గీతం యూనివర్సిటీ, గుల్బార్గా ఇలా 12 యూనివర్సిటీలకు చెందిన సర్టిఫికేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రి జిల్లా రామన్నపేటకు చెందిన మిర్యాల ఆనంద్‌కుమార్ వెబ్ డిజైనింగ్ కోర్సు నేర్చుకుని చింతల్‌కుంట శక్తి నగర్‌లో నివాసం ఉంటూ ఫ్లెక్స్ డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. మలక్‌పేట్‌కు చెందిన మల్లేపాక హేమంత్‌ల సహకారంతో ఫేక్‌సర్టిఫికేట్లు తయారు చేసి విక్రయిస్తున్నాడు. ఒక్కో సర్టిపికేట్‌కు రూ.50నుంచి 60వేలు తీసుంటున్నట్లు సిపి మహేష్‌భగవత్ తెలిపారు. కేసు ఇంకా విచారణలో ఉందని, మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గతంలో ఇలా ఫేక్‌సర్టిపికేట్ తయారు చేసిన వారిపై పీడీయాక్ట్‌లు కూడా నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

- నగరంలో యథేచ్ఛగా నకిలీ సర్టిఫికెట్ దందా
- చదవకపోయినా చేతుల్లోకి పది, ఇంటర్, డిగ్రీ ,బిటెక్ పట్టాలు
- ఒక్కో క్లాస్‌కు ఒక్కో విధమైన రేటు
- మూడు పువ్వులు

**ఆరుకాయలుగా సాగుతున్న వ్యాపారం**




హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త: ఉద్యోగాలు లేక యువత, ఉద్యోగం ఉన్నా పై అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ఉద్యోగులు నకిలీ సర్టిఫికేట్లవైపు పరుగులు పెడుతుంటంతో నగరంలో నకిలీ సర్టిఫికేట్ల దందా మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. తయారీ దారులపై పోలీసులు కఠినంగా వ్యవహారిస్తున్నా ఎప్పటికపుడు ఈవ్యవహారం కొత్తపుంతలు తొక్కుతుంది. అమాయక యువతీయువకులకు మాయమాటలు చెప్పి నకిలీ సర్టిఫికేట్లను వారికి తయారీదారులు అంటగట్టుతున్నారు. వేల రూపాయలు సలువువుగా దొరకుతుండటంతో జైలుకు వెళ్లి శిక్షలు అనుభవించినప్పుటికీ వారిలో మార్పు రావడం లేదు. బయటకు వచ్చిన అనంతరం తిరిగి తమ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పదవతరగతి నుంచి మొదలు ఏ సర్టిఫికేట్ కావాలన్నా క్షణాల్లో తయారు చేసి అందిస్తున్నారు. ఒరిజినల్ సర్టిఫికేట్‌ను తలదన్నేలా తయారుచేసి ఇవ్వడంతో ఇది తెలియక కొనుగోలు చేసని వారు అవి నకిలీవని తెలిసిన తేలుకుట్టిన దొంగల్లా మున్నుకుండిపోతున్నారు. పోలీసుల దాకా వ్యవహారం వెళ్తే ఇబ్బందులు ఎదరౌతాయని ఫిర్యాదులు చేసేందుకు కూడా ముందు రాకపోవడంతో దూప్లికేట్‌గాళ్లకు కలిసి వస్తుంది. నకిలీ సర్టిఫికేట్‌తో జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు అంతగా తెలియని యువత యువత తప్పుదు మార్గం ఎంచుకుంటుండగా అన్నీ తెలిసిన ఉద్యోగులు కూడా నకిలీల వెంట పడుతుండటం గమనార్హం.

**ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు..** హైదరాబాద్‌లో పోలీసులు నకిలీ సర్టిఫికేట్ల తయారీ ముఠాను గుట్టు రట్టు చేశారు. మలక్‌పేట్, ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అంతరాష్ట్ర నకిలీ సర్టిఫికేట్ ముఠాను పట్టుకున్నారు. ఈమేరకు ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నకిలీ సర్టిఫికేట్ల ముఠాను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ ఎడ్యూకేషన్ కన్సల్టెన్నీ నిర్వహిస్తున్న 10మంది అంతరాష్ట్ర నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి భారీగా ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయ సర్టిఫికేట్లను స్వాధీనం చేసుకున్నారు. పరీక్షల్లో ఫెలయిన విద్యార్థులను టార్గెట్‌గా చేసుకుని వారికి నకిలీ డిగ్రీ సర్టిఫికేట్లు అమ్ముతున్నారు. బిటెక్ సర్టిఫికేట్ కావలాంటే 3లక్షలు, బిఎస్సీ సర్టిఫికేట్ కావాలంటే రూ.1.7లక్షలు, బీకాం సరిఫికేట్ కావాలంటే రూ.150లక్షలు వసూలు చేస్తున్నట్లు విచారణ అనంతరం వెల్లడించారు.

ఇటీవల మరో ఘటనలో నకిలీ సర్టిఫికెట్స్ తయారు చేస్తున్న ముఠాను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బషీర్‌బాగ్ కేంద్రంగా ఇంటర్, డిగ్రీ, బిటెక్ సర్టిఫికేట్స్ తయారు చేస్తున్నారన్న సమాచారం అందడంతో పోలీసులు దాడులు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేసిన పాతబస్తీకి చెందిన సయ్యద్ నవీద్, సయ్యద్ ఓవైసీలు నకిలీ సర్టిఫికేట్లు తయారుచేసి రూ 5వేలనుంచి 50వేల వరకు విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందుతుల నుంచి 200లకు పైగా నకిలీ సర్టిఫికేట్స్, కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, నాలుగు ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణ పనులు చేపట్టాలి



చార్మినార్, నవంబరు 23 ప్రభాతవార్త : మెట్రో రైలు సౌకర్యం లేనందున పాతనగరం ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. పలు రాజకీయ పార్టీలు పాత బస్తీలో మెట్రోరైలు నిర్మాణ పనులు చేపట్టాలని అనేక మార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి ఎటువంటి ఫలితం లేకపోయింది. పాతబస్తీ నుంచి జంట నగరాలలోని దూర ప్రాంతాలకు వెళ్లె ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రతిరోజు కందికల్‌గేట్, శివగంగానగర్, రాజన్నబావి, చాంద్రాయణ గుట్ట, జహానుమా, గాంధీనగర్, మేకలబండ, నరహరినగర్, సుల్తాన్‌షాహి, ఝూలా అలియాబాద్, లాల్‌దర్వాజ, ఛత్రినాక, గౌలిపుర, ఉప్పుగూడ, లలితాబాగ్, శాలిబండ, ఫలక్‌నుమా, షంషేర్‌గంజ్, హరిబౌలి, బేలా, కాజీపుర, చార్మినార్, కిల్వత్, కోకరివాడి, షక్కర్‌కోట, కసారట్ట గుల్జారా హౌస్, పురానాపూల్, దూద్‌బౌలితో పాటు పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది ఐటి ఉద్యోగులు మాదాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాలలో పని చేస్తున్నారు. వీరంతా ఎంజిబిఎస్, గాంధీ భవన్ మెట్రో రైలు స్టేషన్‌లకు చేరుకుని అక్కడ నుంచి ప్రయాణం చేస్తున్నారు. కాగా పాతబస్తీలో ట్రాఫిక్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా ప్రతీ రోజు అమీర్ పేట్, ఎస్ఆర్‌నగర్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, మియాపూర్, ఎల్‌బినగర్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్న సమయంలో పాతబస్తీ వాసులు ఆటోలు, ఆర్‌టిసి బస్సులను ఎక్కి ప్రయాణం చేయవలసి వస్తున్నది. గతంలో పాతబస్తీలో మెట్రో రైలును ఏర్పాటు చేయాలని బిజెపి, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయం విధితమే. కాగా ఎంఐఎం శాసన సభ పక్ష నాయకులు, చాంద్రాయణగుట్ట నియోజకవర్గం శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ మూడు నెలలు క్రితం మెట్రో రైలు ఎండి ఎన్.వి.ఎస్.రెడ్డిని కలిసి పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణ పనులు చేట్టాలని వినతి పత్రం అందచేశారు. పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణ పనులు కోసం ప్రభుత్వం ఐదు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఆయన ఎండికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. బిజెపి భాగ్యనగర్ జిల్లాకు చెందిన బిజెపి కార్పొరేటర్లు, బిజెపి నాయకులు ఈ నెల 16వ తేదీన మెట్రో రైలు ఎండి ఎన్.వి.ఎస్.రెడ్డిని కలిసి పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికి ఫలితం లేకపోయిందని పాతబస్తీవాసులు వాపోతున్నారు. ఇమ్లీబన్ నుంచి ఫలక్‌నుమా వరకు మెట్రో రైలును ఏర్పాటుచేస్తే పాతబస్తీ ప్రజలకు ఎంతఉపయోగం కలుగుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హైదరాబాద్ పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం ఇండ్లలో అక్రమార్కులు చేస్తున్న అక్రమాలపై ప్రభుత్వ అధికారులు స్పందించాలి

**బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కో ఆర్డినేటర్ కుమార్‌యాదవ్**

కూకట్‌పల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త : ఎల్లమ్మబండలోని జెఎన్ఎన్‌యుఆర్ఎం ఇండ్లలో అక్రమార్కులు చేస్తున్న అక్రమాలపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నేషనల్ ఆఫీసర్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెఎన్ఎన్‌యుఆర్‌ఎం ఇండ్లలో జరుగుతున్న అక్రమాల నేపథ్యంలో బుధవారం పర్యటన చేశారు. ఈ పర్యటనలో బిజెపి సీనియర నాయకులు నరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ రవీందర్‌రావులతో కలిసి కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ బ్లాక్‌లలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు అన్యాయంగా, దౌర్జన్యంగా కొత్తగా వేరే వాళ్ళ పేరు మీద డబ్బులు తీసుకొని కొంతమంది అక్రమార్కులు డాక్యుమెంట్లను తయారు చేయించి ఉన్న వాళ్ళను బయటికి వెళ్ళమని చెప్పడం దుర్మార్గమని అన్నారు. అసలు ప్రభుత్వం ఇండ్లల్లో వీళ్ళ పెత్తనం ఏంటని ప్రశ్నించారు. వీళ్లందరికీ బిజెపి అండగా ఉంటుందని జెఎన్ఎన్‌యుఆర్ఎం ఇండ్లలో ఒక మాఫియా ముఠా రాజ్యమేలుతూ దొంగ డాక్యుమెంట్స్‌ను తయారు చేపిస్తు వసూళ్ళ దందా చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని త్వరలో కలెక్టర్‌కి, విజిలెన్స అధికారులకు, సైబరాబాద్ సిపి దృష్టికి తీసుకెళ్ళి అక్రమార్కుల భరతం పడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, రాజు, రమేష్, శివాజీ, రామకృష్ణ, కవిత, సంతోష్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ దేవదాసి నృత్యోత్సవాల్లో నాట్యకారిణి కిరణ్మయి నృత్యప్రదర్శన



రవీంద్రభారతి, నవంబరు 23 ప్రభాతవార్త : భారతీయ శాస్త్రీయ, సంప్రదాయ, జానపద, సాంస్కృతిక నృత్య కళలకు కాణాచిగా పేర్గాంచిన హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ కూచిపూడి నృత్య కారిణి, గురువు, కొరియోగ్రాఫర్ డా. కిరణ్మయి బోనాల డిసెంబరు 21న టెంపుల్‌సిటీ భువనేశ్వర్‌లో దేవదాసి మందిర్ నిర్వ హణలో జరుగనున్న జాతీయ దేవదాసి నృత్యోత్స వాలలో పాల్గొనున్నట్లు నిర్వాహకులు తెలి పారు. కిరణ్మయి తన 4వయేటనే తన తల్లి, నాట్యగు రువు పద్మాకళ్యాణ్ వద్ద నృత్యశిక్షణను ఆరంభించి, ఎంతో మంది నృత్యగురువుల వద్ద శిష్యరికం చేయడంతోపాటు కూచిపూడి భరతనా ట్యాలలో డబుల్ ఎంఏ సాధించి, కూచిపూడి నాట్యంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని హైదరాబాద్ దూరదర్శన్, ఐసిసిఆర్‌లలో ఏ గ్రేడ్ కళాకారిణిగా ప్రతిభను చాటుకుంటూ ఉన్నారు. భువనేశ్వర్‌లోని దేవదాసి నృత్యమందిర్‌లో నృత్యప్రదర్శనను కావించడమే కాకుండా పలువురు కళాకారిణిలతోపాటు ప్రతిష్టాత్మక శశిమణి దేవదాసి రాష్ట్రీయ పురస్కారాన్ని అందుకోనుండడం హైదరాబాద్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల ఛలో ఢిల్లీ

**జంతర్‌మంతర్ ధర్నాలో పాల్గొన్న పవర్ ఇంజనీర్స్ జేసీసీ**




ధర్నాలో పాల్గొన్న జేపీసీనేతలు సాయిబాబు, రత్నాకర్‌రావు, సదానందం

హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త: విద్యుత్ సరవణ బిల్లుకు వ్యతిరేకంగా నేషనల్ కోర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, ఇంజనీర్స్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా జరిగింది. దీనికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 40వేల మంది హాజరుకాగా తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ జేపీసీ ఆధ్వర్యంలో రాష్ట్రంనుంచి సుమారు 2వేలమందికి పైగా ఉద్యోగులు ఇంజనీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌భవన్‌నుంచి జంతర్‌మంతర్ వరకు భారీ ర్యాలీనిర్వహించి విద్యుత్ సవరణ బిల్లు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈధర్నాలో జేపీసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, సదానందం, శ్రీధర్, అనిల్, సుధాకర్‌రెడ్డి, వజీర్, వెంకన్నగౌడ్, నాగరాజ్, సాయిలు, సౌకత్, అంజయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**

ధర్నాచౌక్, నవంబర్ 23, ప్రభాతవార్త: తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదల పక్కాఇళ్ల నిర్మాణం కోసం, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం, జేఎన్ఎన్‌యూఆర్ఎం, వాంబే పథకాల క్రింద ఎన్ని ఇళ్లు నిర్మాణం చేశారో, మౌళిక వసతుల కోసం ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు, జిల్లాలలో రెండు లక్షల ఇళ్లు నిర్మాణం చేసి ఇస్తాం, లేకపోతే ప్రజలను ఓట్లు అడగబోమని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. 2.72 లక్షల ఇళ్లు కడుతున్నామని ప్రతి ఏడాది చెబుతూ వస్తున్నారు కానీ, ఇప్పటి వరకు కట్టిన ఇళ్లు 20,709 మాత్రమేనని గుర్తు చేశారు. జిల్లాలలో ఒక్కరికి కూడా డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. బలహీన వర్గాలకు గౌరవప్రదమైన నివాస గృహాలు నిర్మిస్తామని, 120 గజాల్లో రెండు పడకల ఇంటిని ప్రభుత్వమే కట్టిస్తుందని చెప్పి, ప్రజలను మోసం చేశారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 8,598.58 కోట్లతో లక్ష ఇళ్లు నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తే, ఆరు లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, 2018 దసరాలోపు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పూర్తి చేస్తామని మంత్రి కేటీఆర్ మల్కాజ్‌గిరి, రాంపల్లిలో శంఖుస్థాపన చేస్తూ చెప్పారు కానీ, ఇప్పటికి నాలుగు దసరాలు పోయినా పదోవంతు కూడా కట్టలేదని అన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్ల ముఠాలు ఇంటికి లక్ష నుండి ఐదు లక్షల వరకు వసూళ్లు చేస్తున్నప్పటికీ, అధికారపార్టీ అండదండలు ఉండటంతో వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని విమర్శించారు.

గత ప్రభుత్వాల హయాంలో జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకం క్రింద, వాంబే పథకం క్రింద మంజూరైన ఇళ్లను కూడా అసంపూర్తిగా వదిలేశారని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి స్పందించి, పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, కప్ప కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

## రసరమ్యం ఆధ్యాత్మికం.. యాదాద్రి మహోద్భవం పౌరాణిక పద్యనాటకం



శ్రీయాదాద్రి మహోద్భవం పౌరాణిక పద్యనాటకంలో దృశ్యం

రవీంద్రభారతి, నవంబరు 23 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శ్రీ అవేటి మనోహర్ సురభి కళామందిరం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం రాత్రి కథ రచన, కథనం, దర్శకత్వం ఎస్.ఎ.రఘునాథ్, సంగీత దర్శకత్వం ఎం.నాగరాజు (సురభి), నృత్యదర్శకత్వం ఎస్.ఎ.హేమమాలిని రూపొందించిన శ్రీ యాదాద్రి మహోద్భవం పౌరాణిక పద్యనాటకం రసరమ్యం, అద్భుతంగా ప్రదర్శింపబడి ఆధ్యాత్మికతను సంతరించుకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ జ్యోతిప్రకాసనంచేసి పద్యనాటక ప్రదర్శనను లాంచనంగా ప్రారంభించి యాదాద్రి స్థలపురాణాన్ని కళాకారులు అత్యంత అద్భుతంగా ప్రదర్శించి యాదాద్రి చరిత్రను విశ్వవ్యాప్తంచేయడమే కాకుండా భావితరాలకు అందజేయడం హర్షదాయకమని కొనియాడారు. సంస్థ అధ్యక్షుడు ఎస్.ఎ.రఘునాథ్, కార్యదర్శి ఎస్.ఎ.వేణు మాధవ్‌లు పాతతరం పరిచిన బాటను కొత్తతరంతో పునర్నిర్మించడం, ప్రాచీన వృత్తినాటక పరంపర ఆగకుండా కొనసాగించడం, తమ పెద్దలు ఎంతో భక్తిశ్రద్ధలతో తలపెట్టిన ఈ సాంస్కృతిక సంస్కృతి వారసత్వాన్ని నిలబెట్టి భవిష్యత్తు తరాలకు అందించాలన్నది తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈనాటి ప్రదర్శనలో అవేటి దవళికరెడ్డి ప్రదర్శించిన కథక్ నృత్యం, జాహ్నవి కార్తిక వాయులీన ప్రదర్శన మంత్రముగ్ధులను చేశాయి. పాటలు, పద్యాలు, సాహిత్యం ఎన్‌సిహెచ్.చక్రవర్తి, మీగడ రామ లింగేశ్వరస్వామి, వనారస శ్రీనివాసరావు, ఎం.నాగరాజు ఈ పద్యనాటక ప్రదర్శనలో అందించి ఆకట్టుకున్నారు.

## బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్**



6వ వార్డు నందమూరి నగర్‌లో బస్తీ దావఖానను పర్యవేక్షిస్తున్న మెడికల్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

కంటోన్మెంట్, నవంబర్ 23 ప్రభాతవార్త: పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్య మంత్రి కేసిఆర్ బస్తీ దావఖానాలను నెలకొల్పడం అభినందనీయమని, కంటోన్మెంట్ బోర్డు పరిధిలో 8 బస్తీ దావఖానాలను నెలకోల్పేందుకు ఏర్పాట్లు సిద్దం చేసినట్లు తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ వార్డులలో నూతనంగా నిర్మించనున్న బస్తీ దావఖానాల భవన నిర్మాణాలను హైదరాబాద్ జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్‌తో కలిసి ఎర్రోళ్ల పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దావఖానాల్లో వైద్యం చేయించుకునే రోగులకు 50 వేల రూపాయల ఖర్చుతో వైద్య పరీక్షలు వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా 127 రకాల మందులను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ దావఖానాల ఫోగ్రామ్ అఫీసర్ రుక్మారెడ్డి, ఇంజనీర్లు విష్ణు, శ్రీనివాస్, శివాజీ, టిఆర్ఎస్ నాయకులు మహంకాలి షర్వీన్, చంద్రకుమార్, నందకుమార్, సృజన్ ముదిరాజ్, సాయికిరణ్, జయంత్, నరేశ్, ఉమా కాంత్, నరహరి, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్‌లు, ఫీజులు రీయంబర్స్‌మెంట్ చెల్లించాలి



నిరసన ప్రదర్శన చేపట్టిన విద్యార్థులు

సైఫాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త: గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల విద్యార్థులు బుధవారం కళాశాల గేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. వైఎస్ఆర్‌టిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో విద్యార్థులు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం రాష్ట్ర కో-ఆర్డినేటర్ దొడ్ల శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మూడు సంవత్సరాల నుంచి మూడు వేల కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్‌ల నిధులను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆరోపించారు. దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని , మరికొంత మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల రీయంబర్స్‌మెంట్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేయకపోవడం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల నాయకులు రాజు, శివ, పృధ్వీ

## క్రేన్‌ను ఢీకొని యువకుడి మృతి

చార్మినార్, నవంబరు 23 ప్రభాతవార్త : రాంగ్ రూట్‌లో బైక్‌పై వెళుతున్న యువకుడు ఎదురుగా వస్తున్న క్రేన్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి గ్రామానికి చెందిన తిరుపతి కాంబ్లే(32) క్యాటరింగ్ పని చేస్తున్నాడు. కాటరింగ్ నిర్వహణకు హైదరాబాద్ నగరానికి వచ్చిన తిరుపతి కాంబ్లే మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాటేదాన్ సిటిజన్ కాంట నుండి రాంగ్ రూట్‌లో ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా వచ్చిన క్రేన్‌ను వాహన వేగాన్ని అదుపు చేయలేక ఢీ కొన్నాడు. ప్రమాదంలో తిరుపతి తీనరవ గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కూకట్‌పల్లిలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**బిజెపినేత వద్దేపల్లి నర్సింగరావు**


రాజేశ్వరరావును శాలువాతో సత్కరిస్తున్న బిజెపి శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 23, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ పటిష్టత కోసం శక్తివంచనతో కృషి చేయాలని బిజెపి నాయ కులు వద్దేపల్లి రాజేశ్వరరావు సూచించారు. బుధవారం భారతీయ జనతా పార్టీ నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వై జర్ కమిటీ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర రావును కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట డివిజన్‌కు చెందిన బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మూసాపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు పిట్ట మనోహర్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావును శాలువాతో సత్కరించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ ఏ పార్టీ ఎదగాలన్నా కార్యకర్తలే ప్రధానమని కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిజెపిని పార్టీ బలోపేతం చేయడానికి తమవంతు కృషి చేయాలన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఈ.సాయి, మూసాపేట్ బిజెపి ఇంచార్జ్ జి.వినోద్, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి శేఖర్‌గుప్తా, రాజు, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్, కిషోర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 27 నుంచి ఏఐటియుసి రాష్ట్ర మహాసభలు

సైఫాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త: ఏఐటియుసి రాష్ట్ర తృతీయ మహాసభలు ఈ నెల 27, 28, 29 తేదీలలో యాదగిరగుట్టలో జరుగుతాయని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం తెలిపారు. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు భారీ ప్రదర్శన, 3గంటలకు భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాల్‌రాజ్ అధ్యక్షత వహిస్తారని ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్ పాల్గొంటారని, విశిష్ట అతిథిగా మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి హాజరవుతారని బుధవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. అలాగే ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.డి. యూసఫ్, జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు ఉజ్జిని రత్నాకర్‌రావు, ఆహ్వాన సంఘం ఛైర్మన్ గోదా రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, కోశాధికారి గోదేటి రాములు తదితరులు ప్రసంగిస్తారని వివరించారు. 27, 28 తేదీల్లో ప్రతినిధుల సభలు, సమావేశాలు జరుగుతాయని, ఈ సమావేశాల్లో వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని తెలిపారు. . బీడి, చేనేతపై జిఎస్టీని ఎత్తివేయాలని, పెరిగిన నిత్యావసర వస్తువులు పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి వస్తువులపై జిఎస్టీ ఎత్తివేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## వీఎన్ఆర్‌వీజేఐఈటీలో రిఫ్రిజిరేషన్, ఏసీలపై విద్యార్థులకు శిక్షణ


శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

నిజాంపేట్, నవంబర్ 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రిఫ్రిజిరేషన్,ఎయిర్ కండీ షన్ ఆపరేషన్ అండ్ ట్రబుల్ షూటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, నేషనల్ ఇంజనీరింగ్ సంస్థతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300మంది విద్యార్థులకు పైగా పాల్గొన్నారు. విజ్ఞాన్ సంస్థల అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణలో ఫ్రిడ్జ్, ఏసీల విడిభాగాలు వాటి పనితీరు పై చిన్న చిన్న సమస్యలను ఇంట్లోనే పరిష్కరించే విధంగా శిక్షకులు విద్యార్థులకు నేర్పించారు. పరికరాల పనితీరు తెలుసుకోవడం వల్ల విద్యార్థులకు వాటిపై తగిన అవగాహన, ఆవిష్కరణ శక్తిని పెంపొందించుకోవచ్చునని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.బి.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జె.ఎస్.రావు, ప్రధాన అధ్యాపకుడు డా.సి.డి.నాయుడు, డా.చెన్నకేశవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయం : ఏకే ఖాన్



హైసెట్ బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ సలహాదారు ఏకేఖాన్,హెచ్ఐఈ డైరెక్టర్లు జావేద్‌హుద్,ఖలీల్ అహ్మద్,ఆలీ హైదర్

బేగంపేట నవంబరు 23,ప్రభాతవార్త : ఘియాసుద్దీన్ బాబూఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులను ఆదుకోవడం ఎంతో సంతోషం, అభినందనీయమని, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏ.కె.ఖాన్ అన్నారు.బేగంపేట లోని జకత్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏ.కె.ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఘియాసుద్దీన్ బాబూఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద,ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం ఉపకార వేతనాలను అందజేసేందుకు హైసెట్(హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ స్కాలర్ షిప్ ఎంట్రన్స్ టెస్ట్) ను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏకే ఖాన్, హెచ్ఐఈ డైరెక్టర్లు జావేద్ హుద్,ఖలీల్ అహ్మద్,ఆలీ హైదర్ తదితరులు హైసెట్ బ్రోచర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 2023 జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 29వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో హైసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందకుగాను ఈ ఏడు డిసెంబరు 1వతేదీ నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. ఉపకార వేతనాలను అందుకోవడం కోసం పదవ తరగతి తత్సమాన పరీక్షల్లో 9.3జీపీఏ గ్రేడుతో ఉత్తీర్ణులై, కుటుంబ సంవత్సర ఆదాయం లక్షలోపు ఉన్న విద్యార్థులు అర్హులన్నారు.పరీక్షల్లో ఉపకార వేతనాల కోసం అర్హత సాధించిన విద్యార్థులకు రెండు సంవత్సరాలకు గాను 5లక్షల ఉపకార వేతనాలను (రెండు దఫాలుగా) మంజూరు చేస్తామన్నారు.

## సందేశాత్మక రాజకీయ వ్యంగ్యనాటకం 'సిరిమింగిన వెలగపండు' : డా. కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, నవంబరు 23 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని ఆధ్వర్యంలో రవీ ంద్రభారతి ప్రధాన మందిరంలో సమకాలీన పరిస్థితులకు అద్దంపడుతూ సంధించిన సరికొత్త రాజకీయ వ్యంగ్య నాటకం 'సిరి మింగిన వెలగపండు' నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రసరంజని అధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రజాస్వామ్యం రాజకీయం, పరిపాలన, న్యాయస్థానాలు, జర్నలిజం అనే నాలుగు వ్యవస్థల స్తంభాలమీద నిలబడి ఉండాలి కానీ ఏనుగు తినేసిన వెలగపండు పైకి బాగానే కనిపిస్తుంది కానీ విప్పిచూస్తే అంతా డొల్లలాగ ఇవాళ ఆ నాలుగూ డబ్బుకి లొంగిపోయి ప్రజాస్వామ్యాన్నే వెలగపండులా మార్చేసాయన్న ప్రస్తుత పరిస్థితులకు దర్పణం పడుతూ శ్రీశైలమూర్తి, మోహన్ సేనాపతి రచయిత దర్శక ద్వయం రూపొందించిన, రసరంజని రిపర్టరీ సమర్పిస్తున్న సందేశాత్మక నాటకమే సిరి మింగిన వెలగపండు నాటకమని ఆయన విలేకరులకు వివరించారు. 25 శుక్రవారం రాత్రి 6.30గంటల నుండి ప్రదర్శింపబడే ఈ నాటకం స్వతంత్ర్యం వచ్చినందుకు దేశంలో ఎవడు బాగుపడ్డాడో చెప్పే రాజకీయవేత్త, డబ్బు ఆశతో అతను చెప్పినట్టు విని జైలుపాలైన ప్రభుత్వాధికారి, రాజకీయవేత్తతో డీల్స్ చేసినందుకు జైలుకొచ్చిన బిజినెస్ ఉమన్, ముందే భవిషత్తు ఊహించి భారతీయులకి స్వతంత్ర్య అక్కరలేదని చెప్పేసిన చర్చిల్... ఈ పద్మవ్యూహంలో నుంచి బయటపడలేకపోయిన ఒక పోలీసు అధికారి, జైలు వాతావరణంలో ఇమిడిపోయిన మరో అధికారి, ఇదమలేని ఉద్యోగి.. కథాంశంగా, వీళ్లే ప్రధాన పాత్రలుగా రూపొందిన ఈ సిరిమింగిన వెలగపండు నాటకాన్ని అధికసంఖ్యలో నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు దర్శించి, ప్రదర్శనను విజయవంతంచేసి కనువిప్పుపొందాలని డా. కె.వి.రమణాచారి ఆకాంక్షించారు.

## మోండా డివిజన్‌లో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరిస్తా : మంత్రి తలసాని


మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన మోండా డివిజన్ ముస్లిం మైనార్టీలు

కంటోన్మెంట్, నవంబర్ 23 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని భూదాన్ సాహెబ్ మజీద్, పాత జైలు ఖానా, నాలా బజార్ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతు న్నారని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని మోండా డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరిక్రిష్ణ బుధ వారం మారేడ్‌పల్లిలో రాష్ట్ర పశుసంవర్ధక సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి.అప్సర్, షరీఫ్, ఎండి.మూసా పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పనులు త్వరిగతిన పూర్తి చేయాలి


పైప్‌లైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పోరేటర్ మహాక్షీరామన్‌గౌడ్, అధికారులు

హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని అవంతినగర్‌లో కొనసాగుతున్న పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, జలమండలి అధికారులు సన్యాసిరావు, మహేందర్‌రెడ్డితో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైప్‌లైన్ పనులు త్వరిగతిన పూర్తి చేసి ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారు.

## పిల్లలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా 27న వాక్‌థాన్

సైఫాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త: పిల్లలపై లైంగిక దాడులు, అత్యాచారాలు, భౌతిక దాడులు అనేవి ప్రస్తుతం సమాజంలో చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్నాయని, వీటిని నిరోధించడానికి, ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఛైల్డ్ సెఫ్టీ వీక్‌ను పురస్కరించుకుని ఈ నెల 27న నగరంలో వాక్‌థాన్ నిర్వహిస్తున్నామని లిర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ డిగ్నిటీడ్రైవ్, యంగిస్థాన్ ఫౌండేషన్ తెలిపాయి. ఈ మేరకు బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థల ప్రతినిధులు కౌముదినాగరాజు, సేవిత, రెన్‌గ్రేస్‌జయకుమార్ తదితరులు ఈ వాక్‌దాన్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేసి మాట్లాడారు. 27వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు నక్లెస్‌రోడ్‌లో ఈ వాక్‌థాన్‌న నిర్వహిస్తున్నామని, ఇందులో ముఖ్యఅతిధులుగా రాచకొండ కమీషనర్ మహేష్‌భగవత్, అదనపు డిజిపి స్వాతి లక్ర, నారాయణఖేడ్ జిల్లా కలెక్టర్ హరిచందన, ఉమన్‌వింగ్ సెఫ్టీ డిజిపి సుమతి పాల్గొంటారని వారు తెలిపారు.

## కార్పోరేటర్‌కు సన్మానం

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 23, ప్రభాతవార్త : కూకట్‌పల్లికి చెందిన బిజెపి నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజరి కమిటీ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు మూసాపేట డివిజనికి వెళ్ళి కార్పోరేటర్ మహేందర్‌ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్పోరేటర్ కార్యాలయం బిజెపి సీనియర్ నాయకులతో కలసి రాబోవు ఎన్నికలలో బిజెపిని కూకట్‌పల్లి నియోజకరవ్గంలో బలోపేతం చేసే విషయంలో చర్చించారు. అదేవిధంగా కార్పోరేటర్ మహేందర్ వద్దేపల్లి రాజేశ్వరరావుకి మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. డివిజన్ సమావేశం తరువాత వద్దేపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా డివిజన్‌లోని సీనియర్ నాయకులు అందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పిట్ట మనోహర్, డివిజన్ ఇన్‌చార్జి గుణాల వినోద్‌కుమార్, బిజెపి సీనియర్ నాయకులు తూము శైలేష్‌కుమార్, మల్లేష్‌గౌడ్, డాకయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంగమ్మ, సద్గుణరెడ్డి, బిజెవై ఎం కూకట్‌పల్లి కన్వీనర్ సాయిప్రసాద్, బిజెవైఎం డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, కిషోర్‌కుమార్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : జంపనప్రతాప్**

కంటోన్మెంట్,నవంబర్ 23 ప్రభాతవార్త: కార్తీక మాసం, అమావాస్యను పురస్కరించుకొని బుధవారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఛైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రారంభించారు. జయనగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు గోవర్ధన్ రెడ్డి, అరుణ్ కుమార్, శశిధర్‌గౌడ్, అనీల్‌కుమార్,శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో, చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ దేవాలయంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను ఎర్రోళ్ల శ్రీనివాస్,జంపనప్రతాప్‌లు పారంభించారు.

## తెలంగాణలో ఉద్భవించిన విశ్వమానవుడు డా. సినారె : మంత్రి శ్రీనివాస్‌గౌడ్


సినారె సినీగీతాల సౌరభం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వి.శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్, చీకోలు, రామారావు తదితర అతిథులు

రవీంద్రభారతి, నవంబరు 23 ప్రభాతవార్త : తెలుగుభాషకు అంతర్జాతీయ ఖ్యాతితెచ్చిన జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మ భూషణ్ డా. సి.నారాయణరెడ్డి తెలంగాణలో ఉద్భవించిన విశ్వమానవుడని, బహుముఖీన ప్రతిభాశాలి అయిన సినారె తెలంగాణకే కాక యావత్ తెలుగుజాతికే గర్వకారణమని, కలకాలం మన హృదయాల్లో ఆయనది పదిలమైన స్థానమని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో లావణ్య ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.శ్రీనివాస్‌గౌడ్ 50మందికిపైగా రచయితల సినారె సినిమా గీతాల విశ్లేషణతో వెలువడిన సినారె సినీగీతాల సౌరభం పుస్తకాన్ని ఆవిష్కరించి సంపాదకుడు కె.ప్రభాకర్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రధానవక్త ఆచార్య ఎస్వీ రామారావు సినారె తన గురువని, ఆయనతో ఉన్న అనుభవాలను పంచుకున్నారు. సీనియర్ పాత్రికేయుడు చీకోలు సుందరయ్య డా. సినారెకి వివిధ సాంస్కృతిక సంస్థలకున్న తత్సంబంధాలను వివరించారు. డా. గౌరీశంకర్ అధ్యక్షోపన్యాసంలో సి.నారాయణరెడ్డి సినీగీతాల విశేషాలను వివరించారు. సభకుముందు శివప్రసాద్ బృందం ఆలపించిన సినారె సినీగీతాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

## నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 23 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరి స్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి నూతన పైప్‌లైన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సీతాఫల్‌మండి డివిజన్‌లోని పలు ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ సామలహేమతో కలిసి విస్తృతంగా పర్యటించారు. దాదాపు రూ. 85లక్షల మేరకు విలువచేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మధురానగర్‌లో రూ. 40 లక్షలతో వరదనీటి కాలువ, ఎస్ఆర్ ఆస్పత్రి వద్ద రూ. 10లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్, సీతారామ్‌నగర్ డేద్‌లాక్ బిల్డింగ్ సమీపంలో రూ. 20లక్షలతో వర్షపునీటి కాలువ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిదుల కొరత ఎదురుకాకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని తెలిపారు. పర్యటనలో భాగంగా ప్రజలతో మాట్లా డుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు అధికారులకు ప్రజల సమస్యలు పరిషనకరించాల్సిందిగా ఆదేశించారు. డేద్‌లాక్ బిల్డింగ్ వద్ద అధనపు నిదులు అవసరమవుతున్న కారణంగా రూ. 17లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో తీగుళ్ల కిరణ్‌కుమార్ గౌడ్, అధికారులు ఆశాలత, కృష్ణ, నేతలు పాల్గొన్నారు.

## అధికారిపై భౌతికదాడికి పాల్పడిన ఎమ్మెల్యేను శిక్షించాలి: టీఎస్‌యూటీఎఫ్

నిజాంపేట్, నవంబర్ 23 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ విద్యా సంస్థల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి, సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటర్‌రెడ్డిపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి భౌతికదాడిని టీఎస్‌యూటీఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కె.జయసింహ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న అధికారి చొక్కాపట్టుకొని లాగి భౌతికదాడి చేయడంతో పాటు అసభ్యపదజాలంతో దుర్భాషలాడిన ఎమ్మెల్యేను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాడు. అంతేకాకుండా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.రమేష్‌కుమార్ పాల్గొన్నాడు.

## ప్రసూతి మహిళలకి కెసిఆర్ కిట్లు

**సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్**

నాంపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్‌జడ్జి పాపిరెడ్డి సూచనల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్ లీగల్ లిటరసీ ప్రోగ్రామ్‌లో భాగంగా ప్రభుత్వ పథకాలలో ఒకటైన ప్రసూతి మహిళలకు కెసిఆర్ కిట్లు సరిగ్గా అందుతున్నదీ లేనిది తెలుసుకోవడానికి ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించారు. అక్కడ అడ్మిషన్‌లో ఉన్న ప్రసూతి మహిళలను పరామర్శించి, వారి బాగోగులు, వారికి అందుకు వైద్య సదుపాయాలు ఎలావున్నదీ సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి సక్రమంగా కెసిఆర్ కిట్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా సంబంధిత డాక్టర్లు జ్యోతి, ఇంద్రవాని, సావిత్రిమ డిటిపి ఆపరేటర్ వందల సమన్వయంతో పలువురు ప్రసూతి మహిళలకు రాధిక జైశ్వాల్ చేతులమీదుగా కెసిఆర్ కిట్లను పంపిణీ చేశారు.

## ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

**ఎమ్మెల్యే ముఠాగోపాల్**


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఠాగోపాల్ ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సింగారపవు రమేష్‌గుప్త, సహ అన్నదాతలు ప్రొద్దుటూరి నర్సింహారావు, రాజూరి బాల్‌చందర్‌తో పాటు సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, అదనపు కార్యదర్శి బాలకుమార్, కోశాధికారి చిట్టిమల్ల శ్రీనివాస్, ప్రాజెక్ట్ చైర్మన్ టి.రవి, సింగారపు రమేష్‌గుప్త, సురేందర్‌గుప్త, బాలచందర్, పి.రమేష్, జె.నర్సింగరావు, బిక్షపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాలలో కంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులను అభినందించారు.

## నెలవారి వేతనాలను అందించేందుకు కృషి చేస్తా

చిక్కడపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని సబర్మతినగర్ సుభాజీ మసీద్‌లో మోజన్, ఇమామ్‌ల నెలవారి వేతనాలను సమకూర్చాలని బిజెపి మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు మహ్మద్ మహమూద్ డిమాండ్ చేశారు. ఇదే విషయంపై బుధవారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎండి.మసిఉల్లాను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ బిజెపి మైనారిటీ మోర్చ సీనియర్ నేతలు రెహ్మాత్ ఆలీతో పాటు మహబూబ్(సదర్‌సాబ్), యాసీన్, గఫూర్, హాఫీజ్, గౌస్‌భాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మసిఉల్లా మాట్లాడుతూ పరిశీలించి తగిన విధంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.


అమావాస్య సందర్భంగా మహాత్మగాంధీ బస్ స్టేషన్‌లో గోవులను గడ్డివేస్తున్న తెలంగాణ బజరంగ్ సోషల్ మీడియా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావుగుప్తా

## ఘనంగా కార్తీకమాస పూజలు


వనభోజన కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం సభ్యులు

జీడిమెట్ల, నవంబర్ 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్ఎంటీ కాలనీలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కార్తీకమాస వనభోజనాలు నిర్వహించారు. ఈ వనభోజన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అధ్యక్షుడు కడియాల రామాచారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తామరాడ పద్మశ్రీ, శ్రీనివాసచారి, వెంకటరమణ, పందరి, సత్యనారాయణ, వేణుగోపాల చారి, వేణు భాస్కరాచారి, ఉదయ్‌చారి పాల్గొన్నారు.

## బాచుపల్లిలో అయ్యప్పస్వామి మహాపడిపూజ


అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

నిజాంపేట్, నవంబర్23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, కార్పొరేటర్ ఆగం రాజు బుధవారం నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిచారు. ఈ పడిపూజ కార్యక్రమానికి మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు, టీఆర్ఎస్ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం


బోయిగూడా విఠలేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పోరేటర్ చీరె సుచిత్ర

బేగంపేట నవంబరు 23,ప్రభాతవార్త : కార్తీక అమావాస్య సందర్భంగా రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని ఓల్డ్‌బోయిగూడా లోని విట్టలేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన సంతర్పణ చేసారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ తో పాటు డివిజన్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## నేడు దేశంలో, రాష్ట్రంలో మాట్లాడడమే నేరమైంది

**ప్రొఫెసర్ హరగోపాల్**


ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

చిక్కడపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త: నేడు దేశంలో, రాష్ట్రంలో మాట్లాడడమే నేరమైందని ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సందర్భాలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదమని, ప్రజాస్వామ్య పరిరక్షణకై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మతం పేరుపై నేడు జరుగుతున్న విద్వేషాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏదో ఒక రోజు ప్రజలు తప్పకుండా మార్పును కోరుకుంటారని, ఆ మార్పే ప్రత్యామ్నాయ వ్యవస్థ అని అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భారత విప్లవోద్యమం నేత చంద్రపుల్లారెడ్డి 38వ వర్ధంతి కార్యక్రమం అమరుల స్మారకకమిటీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దేగల రమ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ అమరులను స్మరించుకోవడం ప్రత్యామ్నాయ రాజకీయాల గురించి ఆలోచించడం అని అన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జీవన్‌కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు విమలక్క, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌బైరాగి, మల్సూర్, రైతుకూలి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పటోళ్ల నాగిరెడ్డి, బొమ్మకంటి కొమురయ్య, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అల్లూరి విజయ్, ఏఐఎఫ్‌టియు నాయకులు అనసూయ, మల్లేష్, రాములు, సంతోష్ పాల్గొన్నారు.

## రోడ్డును ఆధునీకరించే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే


ఎర్రగడ్డ కల్పతరు రెసిడెన్సి వద్ద రోడ్డును పరిశీలిస్తున్న శాసన సభ్యులు మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, నవంబర్ 23, ప్రభాతవార్త : ప్రతి నిత్యం ఎంతో మంది ప్రయాణికులు రాకపోకలు సాదించే ఎర్రగడ్డనుంచి కల్పతరు రెసిడెన్సి నుండి జనప్రియ అపార్టుమెంటు వరకు రోడ్డును ఆధునీకరించేందుకు వివిధ శాఖల అధికారులతో కలిసి జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ పరిశీలించారు. స్థానికంగా నిత్యం ఈరహదారి వెంట ప్రయాణికులు పలుమార్లు ప్రమాదాల భారీనా పడుతున్నారని కల్పతరు రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళగా అందుకు సంప్రదించిన ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి పైప్‌లైన్‌లు, యుజిడి పైప్‌లైన్‌లు సిసిరోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వాసవి బృందావనం వద్ద రోడ్డు వెడల్పుకోసం స్థలాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో డిఎమ్‌సి రమేష్, ఈఈ రాజ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్, వాటర్ వర్క్స్ డిజిఎమ్ వాహెబ్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు డి. సంజీవ, కల్పతరు రెసిడెన్సి చైర్మన్ చేకూరి హనుమంతు నాయుడు, సెక్రటరీ సాయిప్రసాద్, మైనుని రమేష్, మాణిక్‌రెడ్డి, ఎమ్‌డి సర్దార్, గంటా మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

**దళిత బంధు పథకం ద్వారా మంజూరైన కారును అందజేస్తున్న ఎమ్మెల్యే..** దళితుల జీవితాలలో దళిత బంధు పథకం ద్వారా వెలుగును నింపిన ఘనత కేసీఆర్‌కె దక్కుతుందని హైదారాబాద్ టిఆర్ఎస్ అధ్యక్షులు శాసన సభ్యులు మాగంటి గోపినాధన అన్నారు. ఎర్రగడ్డలో దళిత బంధు పథకం ద్వారా మంజూరైన కారును లబ్దిదారులకు ఎమ్మెల్యే మాగంటిగోపినాధన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా దళిత బందు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు దేశంలో ఏరాష్ట్రంలో కాలేవని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధానకార్యదర్శి షరీఫ్‌కురేషి, గంటామల్లేష్, ఎండి సర్దార్, నర్సింగరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



యుజిడికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** ప్రణాళికాబద్ధంగా డ్రైనేజీసమస్యలను పరిష్కరిస్తున్నామని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లో దాదాపు రూ.41 లక్షల వ్యయంతో చేపడుతున్న యుజిడి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎస్‌జిఆర్ కాలనీలో రూ.13 లక్షల వ్యయంతో, సాయిరాంనగర్ కాలనీలో రూ.28లక్షల వ్యయంతో చేపడుతున్న యుజిడి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంపాపేట డివిజన్‌లోని కొన్ని కాలనీలలో డ్రైనేజీ సమస్య ఉందని, ప్రణాళికాబద్ధ:గా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. సాయిరా ంనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు మరమ్మత్తులు చేపట్టాలని, కొన్ని రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరడంజరిగిందని, త్వరలోనే పనులు చేపడుతామని ఆయన హామీనిచ్చారు. ఎస్ఎన్‌డిపి పనులు వేగంగాజరుగుతున్నాయని, మారుతీనగర్‌లో డ్రెయిన్ పనులు జరుగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఉదయ్ నగర్‌లో డ్రెయిన్ పనులు ఆలస్యమవుతున్నాయని, బైరామల్ గూడ చెరువు సుందరీకరణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఆలస్యమవుతుందని, వీటి గురించి అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఫిబ్రవరి నాటికి డ్రెయిన్స్ పనులు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకుని పనులు వేగవంతం చేసి, వచ్చే వర్షాకాలంలో సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, జగదీష్, అనసూయ, ఉమామహేశ్వర్, మల్లేష్‌గౌడ్, ప్రభాకర్, జంగయ్య, అంజిరెడ్డి, రవిముదిరాజ్, సురేందర్‌రెడ్డి, నిషికాంత్, రమాదేవి, ఉష, ఉమ, రజని, సరోజ, ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలలో కూల్చేసిన అన్నమయ్య గృహాన్ని వెంటనే నిర్మించాలి: విజయ శంకర స్వామి

**ఎల్.బి.నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త :** తిరుమల కొండపై సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయ స్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్నీ పున: ప్రతిష్ఠ చేయాలని కోరుతూ జైభారత్, అన్నమయ్య గృహ సాధన సమితి సంయుక్త అధ్వర్యంలో అంతర్వేది నుండి తిరుమల కొండ వరకు జరుగుతున్న అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర కొత్తపేట మారుతీ నగర్ లోని శ్రీ వాసవీ కన్యకపరమేశ్వరి దేవాలయానికి చేరుకుంది. జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్రనాయకులు ఖదిజ్ఞాసి పంబాల రాజు అధ్వర్యంలో దేవస్థానఅధ్యక్షులు నర్సింలు, హైమ, విజయ, దుర్గాబాయి, సురేఖ, స్థానిక జైభారత్ నాయకులు, ఆలయ ప్రధానార్చకులు అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు విజయశంకరస్వామికి పూర్ణకుంభంతో పుష్పాంజలితో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అన్నమయ్య గృహ సాధన సమితి, జై భారత్ సేకరించిన 11 లక్షల యాభై వేల సంతకాలకు పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ విజయ శంకర స్వామిని, అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి దున్న లక్మేశ్వర్ లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు విజయ శంకర స్వామి మాట్లాడుతూ 2003లో తిరుమలకొండపై కూల్చేసిన విగ్రహాలను యథాస్థానంలో టీటీడీబోర్డు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి దున్న లక్ష్మేశ్వర్ మాట్లాడుతూ 14వ శతాబ్దంలోనే సామాజిక అసమానతలపైన, వివక్ష పైన సంస్కరణ కోసం సంకీర్తన రూపంలో సామాజిక మార్పు కి కృషి చేసిన సమత ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ ప్రచార కార్యదర్శి మల్లికా వల్లభా, రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి గణేష్ గల్లా, ఖదిజ్ఞాసి వెంకట్, జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల, జైభారత్ బిసి పోరాట వేదిక జంట నగరాల కార్యదర్శి ఖదిజ్ఞాసి లావణ్య, ఖదిజ్ఞాసి వల్లూరి మధు మాదిగ, గగన్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామి : లక్ష్మారెడ్డి



మృతి చెందిన రైతు కుటుంబానికి చెక్కును అందజేస్తున్న వంగేటి లక్ష్మారెడ్డి తదితరులు

**తుర్కయాంజాల్, నవంబర్ 23 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణరాష్ట్రం అగ్రగామిగా ఉన్నదని రంగారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. తొర్రూర్ గ్రామానికి చెందిన రైతు మేకం ఎల్లయ్య ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భీమా రూ.5 లక్షలు మంజూరుకావడంతో మంగళవారం చెక్కును ఎల్లయ్య భార్య సూరమ్మ, కొడుకు శ్రీశైలంకు డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. రైతు ఏ కారణంతో మరణించినా 5 లక్షల భీమా కుటుంబ సభ్యులకు ధీమాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటీసీ మేకం యాదయ్య, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నల్లబోలు ప్రభువర్ధన్ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ కందాల బలదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకామాయిలో మాజీ డిజిపి ఈశ్వరాభిషేక పూజలు



ఈశ్వరాభిషేకం చేయిస్తున్న గోపాలకృష్ణానంద స్వామీజీ

**సరూర్‌నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త:** మీర్‌పేట్ ప్రశాంతి హిల్స్‌లోని శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో పవిత్ర కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర మాజీ డిజిపి ఆర్ఆర్ గిరీష్‌కుమార్ ఈశ్వరాభిషేక పూజలు చేశారు. పీఠాన్ని సందర్శించిన ఆయనకు సాదర స్వాగతం లభించింది. అనంతరం శ్రీపాదశ్రీ వల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన ద్వారకామాయి సాయిబాబా పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ ఆయనచే ఈశ్వరాభిషేక పూజలు జరిపించారు. అనంతరం అనుగ్రహ భాషణం చేసి ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. పీఠాన్ని సందర్శించిన సందర్భంగా మాజీ డిజిపి మాట్లాడుతూ సాయిబాబా పీఠం ప్రశాంతతకు నిలయమని అన్నారు. మానవాళికి గోపాలకృష్ణానంద స్వామీజీ చేస్తున్న బోధనలు ఆచరణీయమని తెలిపారు.

## ప్రాథమిక పాఠశాల టీచర్లపై ఒత్తిడి తొలగించాలి : పిఆర్‌టియు

**సైదాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై ఒత్తిడిని తొలగించాలని పిఆర్‌టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా రోజుకో నూతన కార్యక్రమం, పర్యవేక్షణ కమిటీల పేరుతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. తరగతి పరిశీలన పేరిట ఉన్నతాధికారులు పాఠశాలలకు వస్తుండడంవల్ల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయి తనిఖీ కమిటీలపేరిట ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం బాగున్నప్పటికీ ఉపాధ్యాయుల కొరత వల్ల ఆశించిన ఫలితాలను సాధించడంలో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు, బదిలీలు చేపట్టిలని, నూతన ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో మాతృదేవోభవలో అన్నదానం



మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్న గుడ్ల శ్రీనివాస్

**సరూర్‌నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త:** బిఎస్‌పి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మాతృదేవోభవ అనాధాశ్రమంలో బుధవారం అనాధ మానసిక వికలాంగులకు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐపిఎస్‌అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వంద మంది అభాగ్యులకు విశేష అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వత్తుల రాజు, నడ్డి నర్సింహ, భాగ్యరాజ్, బాల వెంకటేశ్వరి, కట్టెల రాజశేఖర్, దాసరి కిరణ్, సునంద, సురేష్, గుడ్ల జ్ఞానేశ్వర్, సంగీత, వెంకటేష్, బైగళ్ళ కార్తీక్, హజారే, యాదయ్య, మహేష్, దాసరి దినేష్‌లతో పాటు ఆశ్రమ నిరా వ్యాహకుడు గట్టు గిరి పాల్గొన్నారు.

## డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తాం : అబ్రార్



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎంఐఎం నాయకుడు అబ్రార్

**మలక్‌పేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** అజంపుర డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని చాదర్‌ఘాట్ హరిజన బస్తీ, అజంపుర ఆర్‌యుబి సుందరీకరణ పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నమన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఇ మల్లికార్జున్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి దుర్మరణం

**ఉప్పల్, అక్టోబరు 23 ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి దుర్మణం చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని బాలానగట్‌లో నివసించే ముత్తినేని శోభన్ 43 బోడుప్పల్‌లోని ఎంబి బ్రదర్స్ వస్త్ర దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఈనెల 21వ తేదిన ఇంటి నుంచి బయలుదేరి డ్యూటికి వెళ్లినట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురైనట్లు తెలిపారు. అనంతరం అతనిని 108లో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వెంకట్‌రెడ్డినగర్‌లో ఎమ్మెల్యే బేతి విస్తృత పర్యటన



రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 23 ప్రభాతవార్త :** రామంతాపూర్ వెంకట్ రెడ్డినగర్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, తదితర సమస్యలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. వెంకట్‌రెడ్డినగర్‌లో డ్రైనేజీ సమస్యపై దృష్టి కేంద్రీకరించాలని, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, డిఇ నాగమణి, ఎయి సాయికుమార్, జలమండలి డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, మేనేజర్ రవీందర్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గడ్డం రవికుమార్, సుధాకర్, సోమిరెడ్డి, శివ, శ్రీధర్, సాయి, యాదమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న హయత్‌నగర్ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ డా.జోత్స్నప్రభ

**హయత్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్తః** హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25న యునైటెడ్ వే హైదరాబాద్‌వారి సహకారంతో మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జోత్స్నప్రభ తెలిపారు. క్యాంపస్ సెలక్షన్ల ద్వారా 30 కంపెనీలలో 2000 ఉద్యోగాలు ఇవ్వడానికి ఆయా సంస్థలు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, బిటెక్, ఎంబిఏ, పీజీ, డిప్లొమా, ఐటీఐ విద్యార్హతలు కలిగిన వారంతా జాబ్ మేళా డ్రైవ్‌లో పాల్గొని ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఈమేరకు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## రాజేంద్రనగర్‌లో సిసి రోడ్డు పనులు : కార్పొరేటర్ శ్రీవాణి



రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, అక్టోబరు 23 ప్రభాతవార్త :** రామంతాపూర్ రాజేంద్రనగర్‌లో రూ.40లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. దశలవారిగా డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలకు రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్వేత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, రాజేంద్రనగర్ అధ్యక్షుడు రుద్రాల నరసింహ, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## శివసాయినగర్‌లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం



శివపార్వతులకు మంగళ హారతులు ఇస్తున్న మహిళలు

**సరూర్‌నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్‌లోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. కార్తీక మాసం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంతోష్‌రెడ్డి-లక్ష్మి, శ్రీనివాస్-విజయ దంపతులు స్వామివారి కళ్యాణాన్ని భకిశ్రద్ధలతో జరిపారు. వేద పండితులు శ్రీకాంత్ శర్మ, అర్చకుడు వద్దమాని లక్ష్మీ గణపతిరావులు కళ్యాణ క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవి కృష్ణారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ముగిసిన కార్తీక మాసోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త :** కార్తీక మాస మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. కార్తీకమాస అమావాస్య సందర్భంగా వేదపండితుడు ఫణిశర్మ నేతృత్వంలో నవగ్రహ, ఏకవార అభిషేకం కార్యక్రమాలను వక్కలంక శ్రీనివాస్‌రావు, జనార్ధనరెడ్డి, కృష్ణా, ఆంజనేయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మమత, సంధ్య, సీత, రమా, వాణి, శిరీష్, నీరజ పాల్గొన్నారు.

## నేడు బడంగ్‌పేట్‌లో నియోజకవర్గ టిఆర్ఎస్ సమావేశం

### పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేయనున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించనున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో ప్రతిష్టాత్మకంగా ఈ సమావేశాన్ని జరుపనున్నారు. ఉదయం 11 గంటల తర్వాత ప్రారంభమయ్యే ఈ కీలక సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చే ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ, అనుబంధ నేతల ఉపన్యాసాలు ఉంటాయి. ఆ తర్వాత పార్టీ శ్రేణులనుద్దేశించి మంత్రి సబితా ఇంద్రారెడ్డి కీలక ప్రసంగం చేసి దిశానిర్దేశనం చేస్తారు. ఈ సందర్భంగా సమావేశాన్ని విజయవంతం చేయాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, పార్టీ సీనియర్ నాయకుడు తీగల విక్రంరెడ్డి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల వారిని కోరారు.

## రక్తదానం చేసి రోగుల పాలిట ప్రాణ దాతలు కావాలి: తీగల కృష్ణారెడ్డి



రక్తదానం చేస్తున్న విద్యార్థినిని అభినందిస్తున్న కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త:** ఆరోగ్యంగా ఉన్న యువత రక్తదానం చేసి రోగుల పాలిట ప్రాణదాతలు కావాలని టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. 61వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మీర్‌పేట్ మేడిబావిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. టికెఆర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కూచన అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ హారతి, డాక్టర్ జి.కళ్యాణి, సిహెచ్ ప్రదీప్‌కుమార్‌ల సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఫార్మసీ కళాశాలల విద్యార్థులచే ఏర్పాటుచేసిన ఈ మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన తీగల ప్రారంభించారు. అనంతరం ఆయన రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ అవసరమైన సమయంలో రక్తం కావాల్సిన వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సూచించారు. రక్తదానం చేసిన వారందరూ ప్రాణదాతలేనని తీగల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫార్మాసిటికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కె.రాంప్రసాద్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ ఎస్.నర్సింహారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శివశంకర మహామ్మాయి ఆలయంలో అన్నదానం



శ్రీ శివ శంకరమహామ్మాయి ఆలయంలో కార్తీక మాస అమావాస్య సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటి నేతలు

**ఉప్పల్, అక్టోబరు 23 ప్రభాతవార్త :** శ్రీ శివ శంకర మహామ్మాయి ఆలయంలో కార్తీక మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామాయి దేవి ఆరాధన, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటి సభ్యులు యు. బల్వంతచారి, బిక్షపతి, ఈశ్వర్, శ్రీను, రాజగోపాల్, రావి పల్లెర్ల గోపి, చొల్లేటి పురుషోత్తం, బ్రహ్మచారి, శ్రీధర్, రాజ మల్లేష్, శామీర్‌పేట హనుమంతరెడ్డి, వినోద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బజారు జగన్నాద్‌గౌడ్, పాపిరెడ్డి, కార్తీక్‌రెడ్డి, పిల్లి నాగరాజు, ఏసూరి యాదగిరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి అమావాస్య సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమా మహేశ్వర స్వామి కల్యాణోత్సవం

**ఉప్పల్, అక్టోబరు 23 ప్రభాతవార్త :** ఉప్పల్ న్యూ శాంతి నగర్‌లో శ్రీ ఉమామహేశ్వరస్వామి కల్యాణోత్సవం కల్యాణం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయస్వామి, శ్రీ గణపతి ఉమా మహేశ్వర పార్వతి దేవి, నాగ సహిత దేవాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చరణోలతో స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తెల్కల మోహన్‌రెడ్డి, అధ్యక్షులు పబ్బతి వెంకటేష్, ఉపాధ్యక్షులు కొందం రవీందర్, తన్నీరు కొండల్‌రావు, కోశాధికారి గదగోని రోశయ్య, ప్రధాన కార్యదర్శి బాదే అంజనేయులు, సహాయ కార్యదర్శి బచ్చ నరసింహ, ఎన్.భాస్కర్, శివకుమార్, చిన్న రాజు, ప్రేమ్‌కుమార్, శ్రీనివాసరావు, గడ్డం సత్యనారాయణ, లింగంపల్లి రామకృష్ణ, డిల్లీ చంద్రశేఖర్‌రెడ్డి, జిత్తురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్

**ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** శ్రీశైలం భ్రమరాంభిక మల్లికార్జునస్వామిని బుధవారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పలువురు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్, మంత్రి కేటిఆర్ సహకారంతో ప్రజలకు తగు చేయూత అందిస్తున్నామన్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో టిఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఓల్డ్ మలక్‌పేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం : ఎమ్మెల్యే బలాల



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గంలోని ఓల్డ్ మలక్‌పేటలో ఎమ్మెల్యే అహ్మద్ బలాల డివిజన్ ఎంఐఎం నాయకుడు సైపుద్దీన్‌షఫీతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లోని మోడల్ మటన్ మార్కెట్, శంకర్‌నగర్, వాటర్ ట్యాంక్ రోడ్డు, అఫ్జల్‌నగర్, తీగలగూడ తదితర ప్రాంతాల్లో వారు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇ మహబూబ్ మియా, డిజిఎం షీలారాణి, వార్డు కమిటీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు అన్వర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సమాజానికి వెన్నంటి ఉంటా : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ముగింపు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, నవంబర్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సచివాలయనగర్ గాయత్రిభవనంలో బుధవారం కార్తీక మాస ముగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అసోసియేషన్ శాశ్వత సభ్యులు కౌత సోమయాజులు వారి కుటుంబ సభ్యుల సహకారంతో రుద్రాభిషేకం, హోమం, లక్షపత్రి పూజ సమారాధన జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణ కార్యక్రమాలు నిర్విఘ్నంగాజరగటానికి సిఎం కెసిఆర్ తోడ్పాటునందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో బ్రాహ్మణ సమాజానికి వెన్నంటి ఉంటానని, గాయత్రి భవన్ పరిరక్షణ బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మీనారాయణ, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు గౌరవాధ్యక్షులు మంగపతిరావు, వైదేహీనగర్ నార్త్ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు పోగుల రాంబాబు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఐఎస్ సదన్ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి: కోట్ల



డిసికి వినతిపత్రం అందజేస్తున్న కోట్ల శ్రీనివాస్

**సైదాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్‌లో సమస్యలు కోకొల్లలుగా ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ అన్నారు. డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసి మంగతాయారుకు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, రోడ్లు ధ్వంసమయ్యాయని, దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, వాణినగర్ డ్రైనేజి నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్కుల నిర్వాహణ అస్తవ్యస్తంగా మారిందని, చాలా కాలనీలలో డ్రైనేజి పనులు పూర్తి కాకుండానే రోడ్లు వేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్‌పై దృష్టిసారించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జిహెచ్ఎంసి ముట్టడిస్తామని కోట్ల శ్రీనివాస్ అన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర : భాగ్యలక్ష్మి



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం చేయడంకోసమే డివిజన్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్నానని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. 8వ రోజు పాదయాత్రలోభాగంగా డివిజన్‌లోని శాలివాహననగర్, లక్ష్మినగర్‌లలో పర్యటించిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పల్లవితో కలిసి పాఠశాల గ్రౌండ్‌లో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గౌర దేవేందర్, యాదగిరి సురేందర్, మోహన్ రెడ్డి, దినేష్, సందీప్, అంబాబాయ్, గిరిజ, గాయత్రి, తులసి, ఎస్ఎఫ్ఎలు తదితరులు పాల్గొన్నారు.